తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





సంపుటి :03, సంచిక :36 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం జులై 31, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# స్థానిక విజయం లక్ష్యంగా
# కాంగ్రెస్ వ్యూహం

**బిసి రిజర్వేషన్ల బిల్లు**
**గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం**
**పార్టీలో ఉత్సాహం నింపేందుకు**
**నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర**





**రంగారెడ్డి,జులై 30(తెలుగు వెలుగు):**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్దం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మిగతాది 2లో...

# ఉగ్రవాదం వీడితేనే
# పాక్‌కు సింధుజలాలు

- ◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్
- ◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి
- ◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
- ◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జులై 30(తెలుగు వెలుగు):** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

**జమ్మూకశ్మీర్‌లో**
**ఇద్దరు ఉగ్రవాదులు హతం**

పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్

ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు

ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం


2లో.



## నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6..

**నిసార్ ప్రయోగం సక్సెస్**

**శ్రీహరికోట,జులై 30(తెలుగు వెలుగు):** భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్తున్న జిఎస్ఎల్‌వి-ఎఫ్6 రాకెట్ మిగతా2లో...

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్
# ఏర్పాటు



**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్,జులై 30(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ మిగతా2లో...

## ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


2లో.

## తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ


2లో.



## 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

**శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో**
**సిట్ అధికారులు సోదాలు**
**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు**

## భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలుదభారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**


2లో.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**

**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, 30(తెలుగు వెలుగు):**రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది.ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

**జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం**

**న్యూఢిల్లీ,జులై 30(తెలుగు వెలుగు):**జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6..

(మొదటి పేజీ తరువాయి)

విజయ వంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిసార్ ఉపగ్రహాన్ని అనుకున్న సమయంలో నిర్ణీత కక్ష్యలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6 ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం కోసం 27 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ జరిగింది.'నిసార్' భూమిని అత్యంత ఖచ్చితత్వంతో స్కాన్ చేయగలగే శాటిలైట్. దీని బరువు 2,393 కిలోలు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. 12 రోజుల్లో భూమిని నిసార్ మ్యాపింగ్ చేయగలదు. ఈ శాటిలైట్ డేటా కోసం 80 సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ శాటిలైట్‌లో 12 మీటర్ల ప్రత్యేక రాడార్ యాంటినా ఉంది. నిసార్ హై రెజిల్యూషన్ ఫోటోలను అందిస్తుంది. ఈ ఏడాదిలో నిసార్ సేవలు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భూమిని పరశీలించేందుకు నిసార్‌లో స్వీప్‌సార్ టెక్నాలజీని పొందుపరిచారు. అడవులు, పర్వతాలు. మంచు ప్రాంతాలపై ఇది రీసెర్చ్ చేయనుంది.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**తమిళనాడు,30(తెలుగు వెలుగు):** ప్రముఖ నటి, బిజెపి నాయకురాలు ఖుష్బూ కు పార్టీలో కీలక పదవి దక్కింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో పార్టీ ఆమెను రాష్ట్ర బిజెపి ఉనాధ్యక్షురాలిగా నియమించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అంగీకారంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నయనార్ నాగేం ద్రన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14 మంది నియమి తులు కాగా జాబితాలో ఖుష్బూకు చోటు దక్కింది. అలాగే బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నాగేంద్రన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఖు ష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఉన్నారు.

# గొర్రెల స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్,జులై 30(తెలుగు వెలుగు):**రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఇడి అధికారులు బుధవారం తమ అదుపులోకి తీసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్‌లో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులపై ఇడి సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లో ఎనిమిది చోట్ల ఇడి సోదాలు చేపట్టింది. ఈ సోదాలలో కల్యాణ్ ఇంట్లో ఇడి అధికారులు పెద్ద మొత్తంలో నగదు , పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా వినియోగించారు.తలసాని శ్రీనివాస్ యాద వ్‌కు కల్యాణ్ కుమార్ ఓఎస్డీగా ఉన్న సమయంలో గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఇతర అధికారులు , మధ్యవర్తులతో కలిసి అతను నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గొర్రెలను సబ్సిడీ రేట్లతో అందించింది.అయితే, ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఎసిబి దర్యాప్తు చేపట్టింది. వారి ప్రాథమిక దర్యాప్తులో ఈ స్కామ్‌లో దాదాపు రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు వెల్లడైంది. నకిలీ బ్యాంకు ఖాతాలు, షెల్ వెండర్ల ద్వారా నిధులు మళ్లించినట్టు తేలింది.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

**శంషాబాద్, జులై 30(తెలుగు వెలుగు):**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి. ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

క్వార్టర్‌లో సమావేశమయ్యారు.పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జులై 30(తెలుగు వెలుగు):**రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్లు తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు.పోలీసు శాఖ మిగతా శాఖలకంటే



విభిన్నంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు. **డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?** ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**ఖమ్మం,జులై 30(తెలుగు వెలుగు):** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం




ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# రైతులు ధైర్యంగా ఉండండి: హరీష్ రావు



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని సర్వే నెంబర్ 109 భూ సమస్యలపై బాధిత రైతులు మాజీ మంత్రి హరీష్ రావును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. గత 50 ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నాము, అధికారులు మాత్రం భూ పరిహారం లేదంటూ నిరాకరిస్తున్నారని వారు విన్నవించారు. దీనిపై హరీష్ రావు స్పందిస్తూ, తక్షణమే ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి 2013 మోక యాక్ట్ ప్రకారం న్యాయం చేయాలని అన్నారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, న్యాయపరంగా కూడా పోరాటం చేస్తానని, రైతుల వెన్నంటే నిలుస్తానని హామీ ఇచ్చారు.

# చినబుజ్జి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పుత్ర వియోగం తో బాధపడుతున్న సత్తి గంగిరెడ్డి శ్రీ లక్ష్మీ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు బుధవారం పరామర్శించారు. ఆకస్మికంగా గుండె పోటుతో సత్తి సత్తిరెడ్డి(చిన బుజ్జి) మృతి చెందడంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. బుధవారం అనపర్తిలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సత్తిరెడ్డి(చినబుజ్జి) కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. దీనికి ముందు చినబుజ్జి చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు.

# మూలారెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం దుప్పలపూడిలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహ ఆవిష్కరణ పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరణ ఏర్పాట్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఆగస్టు 1 వ తేదీన మూలారెడ్డి మూడో వర్ధంతి. అదే రోజు దుప్పలపూడిలో ఏర్పాటు చేసిన మూలారెడ్డి విగ్రహం ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి వెంకటరెడ్డి (ఎన్ వి), కూటమి నేతలు ఉన్నారు.

# భద్రాద్రి శ్రీరాముని దర్శించుకున్న బీజేవైఎం నేత కుమార్ యాదవ్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం భద్రాద్రి శ్రీరామున్ని రామచందర్ తో పా టుబీజేవైఎంరాష్ట్రనాయకులుకుమార్‌యాదవ్ దర్శించుకున్నారు.



# మండల కన్వీనర్లకు మాజీ ఎమ్మెల్యే “సత్తి” అభినందన



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల కమిటీలు విజయవంతంగా పూర్తి చేసినందుకు మండల కన్వీనర్లను అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ విభాగ కమిటీలు ఉత్సాహంగా, నిర్మాణాత్మకంగా పూర్తి చేయాలని పార్టీ బలోపేతానికి ఇది కీలక అంశమని మాజీ ఎమ్మెల్యే సత్తి సూచించారు. గ్రామాల్లో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేసి గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ సహకరించి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సత్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పోతుల ప్రసాద్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళి మోహన్ బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు,ఎంపీటీసీ కొండేటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా...

- అభివృద్ధి పనులే ధ్యేయంగా కార్పొరేటర్ పని చేస్తోంది
- కార్పొరేటర్‌పై విమర్శలు చేయడం సరికాదు...
- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ కాలనీ డివిజన్ పరిధిలోని అనుపమ హాస్పిటల్ వెనుక భాగం రోడ్ వద్ద పోయిన వర్షాకాలం లోనే రోడ్ పైన వాటర్ నిలబడడముతో కార్లు ,బైకులు పాడైనవీ అని జోనల్ కమిషనర్ కి తెలుపగా స్వయముగా వచ్చి చూసి పది నెలల క్రితం రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని అయితే అభివృద్ధి పనుల జాప్యంపై వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి అధికారులను పనులు ప్రారంభం కాలేదని అడిగినపుడు శంకుస్థాపనకి స్థానిక ఎమ్మెల్యే ఇష్టం లేదని చెప్పినందున అధికారులు కాలయాపన చేస్తూ వచ్చారన్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వర్షాలు వచ్చినపుడు నియోజకవర్గం మొత్తం తిరిగే ఓపిక ఉంటది కానీ ఇంటి పక్కన చూడక పోవడానికి గల కారణం ఏమిటని ప్రజల పక్షాన కార్పొరేటర్ అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించడం అనుచితమని రంగారావు పేర్కొన్నారు. గతంలో కార్పొరేటర్‌ను ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణలక్ష్మి చెక్కులు,బోనాల పండుగ చెక్స్ పంపిణీ కార్యక్రమాలలో ఫోటో కాల్ పాటించకుండా కార్పొరేటర్ ను పక్కన పెడుతూ వచ్చారన్నారు. శంకుస్థాపనలకు సమయం ఇచ్చి కార్పొరేటర్ యూఎస్ఏ కి వెళ్లుతున్నారని తెలుసుకొని కాన్సెల్ చేసి అమెరికా వెళ్లిన తర్వాత శంకుస్థాపనలు చేసుకొని ,స్పోర్ట్స్ సామగ్రి, జిహెచ్ఎంసి అధికారులు, కార్పొరేటర్ ల దగ్గర నుండి లెటర్ తీసుకొని మంజూరు చేసిన సామగ్రిని ఎమ్మెల్యే గాంధీ తీసుకొని 25 రోజులు ఇంట్లో పెట్టుకుని కార్పొరేటర్ వచ్చే రెండు రోజుల ముందు పంచడం ఎంతవరకు సమంజసం అని రంగారావు ప్రశ్నించారు. ఇప్పుడు ఎమ్మెల్యేను కలవమంటే ఎలా అని అన్నారు డివిజన్ లో పది నెలల నుండి మంజూరైన పనులలో అన్ని కంప్లీట్ అయిపోయినాయని ఈ ఒక్క రోడ్ పనులు మాత్రం మిగిలి పోయాయని ఇప్పటికైనా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పందించి త్వరగా రోడ్ పనులు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే పార్టీ మారిన తరువాత కూడా శంకుస్థాపనలకు 30 నిమిషాలు 1 గంట వేచి ఉండడం జరిగిందని రాజకీయంగా లబ్ధి కోసమే అయితే అసత్య ఆరోపణలు చేయాలని అనుకుంటే ఆ రోజే చేసేవాళమని అన్నారు. కార్పొరేటర్ రోజా దేవి ఎప్పుడు డివిజన్ పరిధిలో అభివృద్ధి గురుంచి పాటుపడతారని మాధవరం రంగారావు పేర్కొన్నారు.

# సమాజంలో జరిగే ప్రతి సంఘటనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది

**సంగారెడ్డి జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలంటున్న పాఠశాల ప్రధానోపాధ్యా యులు పాండురంగం.సమాజంలో జరిగే ప్రతి సంఘటనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. దీనిలో భాగంగానే విద్యార్థి దశ నుండి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా పాఠశాల స్థాయిలోనేక్యాబినెట్ తరహా ఎన్నికలను నిర్వహించడం జరిగింది ఈ విధానం వలన విద్యార్థులు తమ విద్యార్థి స్థాయి నుండినాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను రేపటి తరానికి మార్గదర్శకంగా విద్యార్థులు తయారవుతారని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగం వివరించారు. అంతేకాకుండా దీనివలన ప్రస్తుత ఎన్నికల విధానం గురించి మరియు ఓటు యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించడంజరుగుతుందని,నేటి బాలలే రేపటి భావితరానికి వారధులు ప్రస్తావించారు. ఈ ఎన్నికలు రాష్ట్రస్థాయి ఎన్నికల నమూనాలోనే విద్యార్థులలోహెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, మరియు వివిధ రకాల హౌసెస్ కెప్టెన్సీగా పోటీ చేసి గెలుపొందిన వారిని పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగం, ఏజీఎం శివరామకృష్ణ రీజినల్ ఇంచార్జ్ పద్మజ, కో ఆర్డినేటర్స్ మురళీకృష్ణ, వెంకట శివ మరియు అకాడమిక్ డీన్ రాముసి బ్యాచ్ ఇన్చార్జ్ ప్రమీల లఐపీఎల్ ఇంచార్జ్ సంతోష్ ప్రైమరీ ఇంచార్జ్ సునీత ఇతర అధ్యాపక బృందం తమ అభినందనలను తెలిపారు...




# గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో దివ్యాంగులకు వాహనాలు, లాప్టాప్‌ల పంపిణీ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జూలై 24న ప్రకటించిన విధంగా బుధవారం తెలంగాణ భవన్‌లో దివ్యాంగులకు 6 వాహనాలు మరియు విద్యార్థులకు 6 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ పార్టీ మీది జగన్మోహన్రావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆరు వాహనాలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆరు లాప్టాప్ లను మాజీ మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎంపీ వినోద్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి లు ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్రావు మాట్లాడుతూ కేటీఆర్ తలపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ విద్యార్థులకు లాప్టాప్ లు, ట్యాబ్లు అందజేస్తూ వచ్చామని ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని దివ్యాంగులకు విద్యార్థులకు వాహనాలు లాప్టాప్ లో అందజేయడం జరిగిందని చెప్పారు.

# మహంకాళి నగర్‌లో అభివృద్ధి పనులపై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్లో రెండు గల్లీలలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి మహంకాళి నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టులో సెలవులే సెలవులు.. నాలుగు పండుగలతో కలిసి 10 రోజులు హాలిడేస్..!!




**సంగారెడ్డి జిల్లా జులై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** తెలుగు ప్రజలకు గుడ్ న్యూస్.. ఆగస్టు నెలలో ఆదివారాలతో కలుపుకుని ఏకంగా 10 రోజులు సెలవులు వచ్చాయి. ఇందులో ఐదు ఆదివారాలు ఉండటం విశేషం.. మిగిలిన ఐదు రోజులు పండగలు ఉన్నాయి. ఇక ఆగస్టులో మొత్తం 31 రోజులు ఉంటే.. అందులో 10 రోజులు సెలవులు..21 రోజులు మాత్రమే స్కూళ్లు, విద్యా సంస్థలు నడుస్తాయి. ఆగస్టు నెలలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ఇలా ఉంది. ఆగస్టు 3వ తేదీ ఆదివారం: దేశవ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది. ఆగస్టు 8 శుక్రవారం: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతంఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగఆగస్టు 10, ఆదివారం: దేశవ్యాప్తంగా బ్యాంకులు, స్కూళ్లకు సెలవుఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులు , స్కూళ్లకు సెలవుఆగస్టు 16, శనివారం, కృష్ణాష్టమి బ్యాంకులు, స్కూళ్లకు సెలవుఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవుఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులు, స్కూళ్లకు సెలవుఆగస్టు 27, బుధవారం: వినాయక చవితి ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులు, స్కూళ్లకు సెలవుఆగస్టు 31, ఆదివారం: సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

# తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయండి: మంత్రి దామోదర్



**సంగారెడ్డి జిల్లా జులై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** అందోల్ నియోజక వర్గంలో ఆగస్టు 1, 2 వ తేదీలలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటన ను విజయవంతం చేయటం పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా క్షేత్ర స్థాయి లో ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతోకలసిపరిశీలించారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటన లో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. అందోల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనుపరిశీలించారుమీనాక్షి నటరాజన్ పర్యటనలో ఆగస్టు 2న అందోల్ పట్టణం లో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు , కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులను కోరారు పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి , పార్టీ మండల అధ్యక్షులు డాకూర్ మధుసూదన్ రెడ్డి , నరేందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు , సత్యనారాయణ , శంకర్ , యువనాయకులు పృథ్వి రెడ్డి , వినయ్ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-II ఇంచార్జ్ ఐ.జి.

**సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బాగుంది.**

**మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన ఎస్-న్యాబ్ ద్వారా సత్ ఫలితాలు..**

**ప్రభుత్వ నిషేధిత గంజాయి సాగు, అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలి..**

**రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా కట్టుదిట్టం చేయాలి..**

**మారుతున్న సమాజానికి అనుగునంగా పోలిసింగ్ లో మార్పులు రావాలి..**

**జరిగిన నేరాన్ని ఛేదించడం కంటే, నేరం జరగకుండా నిరోదించడం చాలా ముఖ్యం..**

**ఐ.జి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్.**











**సంగారెడ్డి జిల్లా జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-II ఇంచార్జ్ ఐ.జి. తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్.. జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ఎస్పీతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం, పోలీసు పరేడ్ గ్రౌండ్, మోటార్ వెహికల్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి ఐ.జి.కి వివరించడం జరిగింది. అనంతరంఐ.జి. పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి, పొగాకు, గుట్కా వంటివి అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో గంజాయిపండించినా, అక్రమరవాణా చేస్తున్నట్లుగాని, మట్కా,పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్ల యితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. సంగారెడ్డి జిల్లా ముఖ్యంగా ఇతర రాష్ట్రాలను కలుపుతూ ప్రధాన రహదారులు ఉండటం వలన నేరస్తులు సులభంగా జిల్లాలో ప్రవేశించి వివిధ రకాల ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలకు సంబంధించి ఏ నిర్దిష్టమైన సమయంలో, అధికంగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రతిరోజు పాపిలోన్ డివైస్ ను వినియోగించి, పాత నేరస్తులను గుర్తించాలని, గుర్తించబడిన నేరస్తుల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు.పోలీసుల యొక్క విధులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సమర్థవంతంగా విధులను నిర్వహించాలని, సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పోలీసుల పాత్ర చాలా కీలకం అన్నారు. అధికారులు సిబ్బంది తమ పరిధిలో గల గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా యువత ఎలాంటి చెడు అలవాట్లకుభానిసలవుతున్నారని గుర్తించాలన్నారు. జరిగిన నేరాన్ని ఛేదించడం కంటే, నేరం జరగకుండానిరోదించడం చాలా ముఖ్యం అని అన్నారు. వృత్తిపరంగా ఉత్తమ విధులు నిర్వహించిన అధికారులకు ఉన్నత అధికారులచే గుర్తింపు లభిస్తుందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా పోలీసింగ్ లో మార్పులు తీసుకురావాలని, సిబ్బంది ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానంపై దృష్టి సారించాలని అన్నారు. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా తమ తమ ప్రాంతాలపై దృష్టి సారించాలని, ఎలక్షన్స్ సజావుగా జరగడానికి కావలసిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిని, పాత నేరస్తులని గుర్తించి ముందస్తూగా బైండ్ ఓవర్ చేయాలని చేయాలని అధికారులకు సూచనలు చేశారు. నేరాలు జరగకుండా, జరిగిన నేరాలను చేధించడంలో కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాలు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని, వివిధ కంపెనీలు, షాప్ లు, పెట్రోల్ పంపులు, ధాబాల వంటి తదితర ప్రాంతాలలో యజమానులతో మాట్లాడి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆస్థి సంభందిత, సైబర్ నేరాల మరియు ఆయా ప్రాంతాలలో చోటుచేసుకుంటున్న సమస్యల గురించి, ముడనమ్మకాల పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐ.జి. గారు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన ఆస్థి సంభందిత నేరాలు జరిగినప్పటికి అట్టి నేరాలను ఛేదించడడంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మెరుగ్గా పనిచేస్తుందని, గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను జల్లా నుండి అక్రమ రవాణా జరగకుండా నివారించడంలో, జరిగిన నేరాలను ఛేదించడంలో జిల్లా లో ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీంతో విజయాలను అందుకోవడం జరుగుతుంది అన్నారు. ట్రాఫిక్ సమస్యను నివారించడంలో సిగ్నల్స్ ఏర్పాటు, సిసి కెమెరాల ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీ చేస్తున్న కృషి, జిల్లా యంత్రాంగం పనితీరు అభినంధనీయమని, సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటిసి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డిటిసి డియస్పి సురేందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, ఎఆర్ డియస్పి నరేందర్, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐలు రామ రావ్, రాజశేఖర్, డానియెల్, శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్ష



**సంగారెడ్డి జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ దీపక్, సురేష్ లతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమీక్షించారు...(హెచ్ ఏ ఎం) హైబ్రిడ్ అన్న్యూనిటీ మోడ్ విధానం ద్వారా మంజూరు అయిన రోడ్లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను వివరించారు ... పంచాయతీ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సంగారెడ్డి నియోజకవర్గం లోని 15 రోడ్లకు 50.08 కిలోమీటర్ల మేరా మొదటి దశలో రోడ్లు మంజూరు...గతంలో ఎస్ డి ఎఫ్ .ఎం ఆర్ ఆర్ ద్వారా మంజూరు అయ్యి ఇంకా మిగిలిపోయిన పనులను హమ్ పద్ధతిలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు ... నియోజకవర్గంలో హెచ్ ఏ ఎం ద్వారా మంజూరు అయిన రోడ్లు ... మోమిన్ పెట్ పిడబ్ల్యుడి రోడ్ (సదాశివపేట) నుంచి అనంతసాగర్ పిడబ్ల్యుడిరోడ్ వి ఎల్ టి సిద్ధాపూర్ ...ఎన్.హెచ్ 65 టు మిర్జిపేట్ వయా ఆరూర్...సదాశివపేట టు మాచిరెడ్డిపల్లి ఆర్, బి రోడ్డు వయ వెంకటాపూర్...అనంతసాగర్ పిడబ్ల్యుడి రోడ్డు టు సదాశివపేట వయ రెజింతల్...పిడబ్ల్యుడి రోడ్డు టు ఎదుర్గూడెం...గొల్లపల్లి టు పరమేశ్వర గుట్ట... పిడబ్ల్యుడి రోడ్డు టు కొండాపూర్ మండల్ లిమిట్స్ ఇట్ నగసంపల్లి విలేజ్...బైపాస్ ఆరి/ఫ్ ఎన్ హెచ్ 65 టు ఎస్.ఎన్.ఎ PWD రోడ్డు వయ చిమ్నాపూర్ ...సంగారెడ్డి నుంచి తాళ్ళపల్లి ..శంకర్ పల్లి PWD రోడ్డు టు చేర్యాల మామిడిపల్లి నుంచి తునికిల్లా తండా వయ గొల్లగూడెం తండా ..ఇస్మాయిల్ ఖాన్ పెట్ PWD రోడ్డు టు ఎర్దనూర్,శంకర్ పల్లి PWD రోడ్డు టు కలివేముల చెర్లగూడెం PWD రోడ్డు మారేపల్లి టు . కోనాపూర్...ఇంకను మిగిలిన రోడ్డు పనులను HAM ద్వారా రెండో దశలో పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గారు పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు..ఫేస్ టూ లో మలపాడు , ఏటిగడ్డ సంఘం బొబ్బిలిగామా, ఎల్లారం, ఇంకెపల్లి నుంచి ఆత్మకూరు, నిజాంపూర్ నుంచి కోల్కర్, పొట్టిపల్లి టూ ఆత్మకూరు , పెద్దాపూర్ టూ వెల్టూర్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మ గుడి నుంచి SC కాలనీ వరకు పెండింగ్ ఉన్న రోడ్డు పూర్తి చేయాలి... ముబారక్ గ్రామ పరిధిలో చేర్యాల నుంచి ఇంద్రకరణ్ , ఇంద్రకరణ్ నుంచి ODF రోడ్డు పనులు రెండో దశలో పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు

## పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపు ఆకస్మిక తనిఖీ

**● ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**





**సంగారెడ్డి జిల్లా జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపును బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేసారు. ఫర్టిలైజర్ షాపులో యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలని అన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. అనంతరం ఒక రైతుతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. రైతులకు ఎరువులను అధిగ ధరకు ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ రేటుకు అమ్మారని తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ యూరియాను రైతులకు అధిక ధరకు విక్రయించినందుకు షాపును సీజ్ చేయమని డిఏఓ కు కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ ,మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**● విజేతలకు మెడల్స్ అందజేసిన పట్టణ సీఐ రమేష్**




**సంగారెడ్డిజూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ , సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లను హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో అండర్-14, 16, 18, 20 బాల బాలికలు సీనియర్ పురుషులు, మహిళలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాల వారీగా అథ్లెటిక్స్ ఎంపికలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సెలెక్షన్ ట్రయల్స్ లను అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్,మెమెంటోస్ లను అందజేశారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలో లో జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసిన పట్టణ సీఐ రమేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఇలాంటి పోటీలు ఉప యోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. మును ముందు మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ కాసిం బేగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని, ఆసిఫ్,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కృష్ణ, పీడీలు, పి ఈ టీలు, డి ఎస్ ఏ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థులకు ప్రవేశం... దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి జిల్లా జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2025 - 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు-3 , బాలికలు -3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించినవారై ఉండవలెను ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము మరియు ఆదాయము నివాస దృవీకరణ సర్టిఫికేట్ మరియు విద్యార్థి పుట్టిన తేది దృవీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1.50,000/-, పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విదిగా జతపరచవలయును.దరఖాస్తు ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ 2వ అంతస్తు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు . దరఖాస్తులను తేది:-08-08-2025 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది:13-08-2025 రోజున ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో , ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును . ఈ అవకాశామును జిల్లా గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ కోరారు.

# ముఖ గుర్తింపుతో పెన్షన్ ఇవ్వడం వల్ల అక్రమాలకు చెక్: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**● వృద్ధులకు వేలిముద్రలు రాని వారికి ఈ యాప్ ఎంతో ప్రయోజనం ● పోతిరెడ్డిపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ● ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.**





**సంగారెడ్డి జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళ లకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతని ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు ప్రత్యేక ఆప్ ద్వారా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్ లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ దారులు మృతి చెందితే సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి విషయం తెలియజేయకుండా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆలాంటి సంఘటనలు ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఇక మీదట సాగవు అన్నారు. ఆధార్ కార్డు డేటా అనుసంధానం తో ఈ విధానం ఈ నెల నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఎక్కడైనా సాంకేతిక సమస్యలు అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ద్వారా పింఛన్ లబ్ధిదారులకు నిత్య అవసరాలకు నిధులు సకాలంలో అందేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ సూర్య రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నతమైన స్థానాలు

## కొండతోగు పాఠశాల ప్రారంభోత్సంలో ఐటిడిఎ పిఓ





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** చదువుతోనే ఉన్నతమైన స్థానాలు పొందవచ్చునని భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండతోగు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పిఓ రాహుల్ అంగన్వాడీ పాఠశాలలో తాత్కాలికంగా జిపిఎస్ పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజన పిల్లలందరూ ధనవంతులైన కానీ, మధ్యతరగతి వారైనా కానీ, పేదవారిగా పుట్టిన మంచిగా చదువుకుంటేనే ఖచ్చితమైన ఉన్నత స్థానాన్ని పొందుతారని, చదువుకున్న విలువ అదని, గిరిజనుల పిల్లలను గుర్తించాం కాబట్టి ఐటీడీఏ తరఫున విద్యకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పాఠశాలలు లేనిచోట పాఠశాలలు కట్టించడానికి ప్రయత్నిస్తున్నామని, టీచర్లు తక్కువ ఉండి పిల్లలు ఎక్కువగా ఉంటే టీచర్లను సర్దుబాటు చేస్తున్నామని అన్నారు. పాఠశాలలకు వచ్చే గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా అర్థం చేసుకొని చదువుకోవాలని, పాఠాలను బట్టి పట్టి చదువుకునే పద్ధతిని మానుకోవాలని, గిరిజన పిల్లలు నేర్చుకునేది అర్థం చేసుకోవడానికి చిన్నపిల్లలకు ఉద్దీపకం, పెద్దవారికి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న అన్ని పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కొండతోగు గ్రామంలో దాదాపు 25 మంది గిరిజన పిల్లలు ఎంపీపీ స్కూలుకు వెళ్లి చదువుతున్నట్లు తెలిసిందని, కానీ ఆ పాఠశాల చాలా దూరంగా అడవి మార్గాన నడిచి వెళ్లి వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని, వర్షాకాలంలో ఆ వాగు పొంగడం వలన పిల్లలకు ఏదైనా ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని గ్రామస్తులు తెలపడంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తనకు చరవాణి ద్వారా తెలపడంతో కొండతోగు గ్రామంలో 23 మంది పిల్లలు ఉన్నందున వారికి విద్య వారి ఊరిలోనే ఇవ్వాలనే ఉద్దేశంతో తాత్కాలికంగా అంగన్వాడీ బిల్డింగులో ప్రారంభిస్తున్నామని, దానికి ఏమైనా చిన్న చిన్న మరమత్తులో ఉంటే త్వరితగతిన చేయిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ కొండతోగు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఈ గ్రామంలోని చిన్నారులు అడవి మార్గాన వాగు దాటి ఎంపీపీ పాఠశాలలో చదువుతున్నారని నా దృష్టికి రావడంతో ఐటీడీఏ పీవోను సంప్రదించడం జరిగిందని, కొత్త బిల్డింగ్ కట్టే వరకు ప్రస్తుతం ఈ పాఠశాలను అంగన్వాడీ సెంటర్లో ఏర్పాటు చేశామని పిల్లల యొక్క తల్లిదండ్రులు తప్పనిసరిగా మీ పిల్లలను ఈ పాఠశాలలకు పంపి బాగా చదివించుకొని వృద్ధిలోకి తెచ్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసిఎంఓ రమేష్, ఏటిడి ఓ చంద్రమోహన్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీవిరమణ ప్రయోజనాలు అందించాలి

**● 2023 నుండి పిఆర్‌సి అమలు చేయాలి**



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** పీఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే 2023 జూలై 1 నుండి పీఆర్సీ అమలు చేయాలని, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం అశ్వారావుపేట మండలం నారాయణపురం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రామడుగు పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ హింది బోధకులు సాయిబాబు అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ పద్మావతి 39 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేశారని, పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని, నూతన ఉపాధ్యాయులు పద్మావతిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట,చుంచు పల్లి ఎంఈఓ లు పి ప్రసాదరావు, కే లక్ష్మి, పి కృష్ణయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టి కృషి: సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి



**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** వర్షాకాలంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అనుకూలంగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని డెంగ్యూ నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి అన్నారు.డెంగ్యూ నివారణ మాసోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి ఎం పి అసోసియేషన్)తూర్పుగోదావరి జిల్లా అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏరియా ఆసుపత్రి నుండి డెంగ్యూ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని డాక్టర్ తాడి రామగుర్రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం దోమ కాటువల్ల వస్తుందని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, అలాగే ఇంటిముందు నీటి కుంటలు లేకుండా చూసుకోవాలని,దోమల ఆవాసాలను గుర్తించి,రసాయనాలు చల్లి నిర్మూలించాలని సూచించారు.ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఎవరికైన జ్వరం,ఒళ్ళునొప్పులు ఎక్కువ ఉన్న,వంటి పై దద్దుర్లు కనిపించిన వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలో చూపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మశ్రీ,డాక్టర్ తరుణ్,డాక్టర్ కోటేశ్వరి,డాక్టర్ ప్రవీణ,డాక్టర్ నిర్మలాచారి,మండల కార్యదర్శి ద్వారంపూడి సాయి రామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్, షేక్ సిలార్ సాహెబ్, పీ బాలసుబ్రహ్మణ్యం, ఐ శ్రీనివాస్, కేవీజీవీకే రెడ్డి, కేత సురేష్, నక్కిన రాజు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు 2025–2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు 31.08.2025 వరకు పొడిగించడం జరిగిందని , ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్థిని/విద్యార్థులు ఆన్ లైన్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాలిని అఖిలేష్ రెడ్డి తెలిపారు

**– సంగారెడ్డి జిల్లా. జూలై 30 తెలుగు వెలుగు ప్రతినిధి:**

## దుర్గంగొల్లగూడెం పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఎ పిఓ

**- మద్యాహ్న భోజనం పరిశీలన**



**తెలుగువెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ బుధవారం నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని దుర్గం గొల్లగూడెం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.భాగంగా పాఠశాలను పరిశీలించిన పిఓ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కిచెన్, డార్మిటరీ, తరగతి గదులు, శుభ్రత పరిస్థితులు మొదలైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో పిఓ మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నైతిక విలువలు, ఉత్సాహం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల మంచి అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వయంగా మామిడి మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. “పచ్చదనం ఉన్న ప్రపంచమే భవిష్యత్ తరాల జీవనదారి” అనే సందేశాన్ని అందిస్తూ, విద్యార్థులను మొక్కలు నాటే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఎటిడిఓ చంద్ర మోహన్, ఎసిఎంఓ రమేష్, హెచ్ఎం, టీచర్స్ పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కుత్బుల్లాపూర్ గాజులరామారం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిధిలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగ%శీ% పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన

**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం పెద్దాడలో తడిచెత్త పొడిచెత్త వేర్వేరుగా ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు వీధి వీధికి వెళ్లి ప్రజలకు సూచించారు. బుధవారం ఉదయం 6 గంటలకు వీధి వీధికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త విడివిడిగా ఇవ్వడం వలన ఆరోగ్యానికి సంబంధించిన ఉపయోగాలు, సంపద తయారీ చేసి పంచాయతీకి ఉపయోగపడే విధంగా మార్చే విధానం డిప్యూటీ ఎంపీడివో ఎంఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్, వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎంజేఏ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు గౌరవ సలహాదారులుగా గుండాల బిక్షం ఎన్నిక






**నరసింహులపేట: జూలై 30:** తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ గౌరవ సలహాదారులుగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ గుండాల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో బిక్షం ను డివిజన్ గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా గుండాల బిక్షం మాట్లాడుతూ.దళిత జర్నలిస్టుల హక్కుల కోసం,టీఎంజే అసోసియేషన్ బలోపేతం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్,బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

### - నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు రావుల రవీందర్ రెడ్డి -వినోద ల గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్,సంగని వెంకన్న, వడ్డే సంతోష్‌లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి



**నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నల్లబెల్లి వాస్తవ్యులు సీనియర్ న్యాయవాది నీలా శ్రీధర్ రావు వారి మేనకోడలు అక్షిత-సాహిత్ కుమార్ వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయనతోపాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**యాదాద్రి భువనగిరి:** వలిగొండల మండల కేంద్రాన్ని చెందిన రెడ్ల రేపక గ్రామం కందుల శివాజీ హైదరాబాదులోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకేజీ గ్యాస్ లీకేజీ శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి అతనిని రామంతాపూర్ లోని మ్యాట్రిక్స్ హాస్పిటల్లో చేర్పించారు ఆ విషయం తెలుసుకున్న ఎలిమినేట్ జంగారెడ్డి ఫౌండేషన్ అధినేత బాధితులు హాస్పిటల్ కి వెళ్లి పరమార్శించి అతనికి ఆర్థిక సాయం అందజేశారు అతని టీం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



# అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు: డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండల కార్యదర్శులు గుర్తింపు పొందిన జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల కార్యవర్గానికి అనుసంధానంగా సంఘాన్ని ఎన్నుకున్నారు. బుధవారం పెదపూడి మండల పరిషత్ కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో చాంబర్లో ఎన్నిక జరిగింది. పెదపూడి మండల కార్యదర్శిల గౌరవ అధ్యక్షులు మన్యం శ్రీనివాసరావు చౌదరి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మేడపాటి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా ఎస్.కె నాగేంద్ర కుమార్ (గొల్లల మామిడాడ), ఉపాధ్యక్షులు జి ఉషారాణి (పెదపూడి), జాయింట్ సెక్రెటరీ తరుణ్ (అచ్యుతాపురం), ట్రెజర్ జూనియర్ అసిస్టెంట్ వి శ్రీనివాసమూర్తి (దోమాడ), ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల లక్ష్మీనారాయణ (గండ్రేడు), ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బి ప్రసన్న (రామేశ్వరం), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (గొల్లల మామిడాడ-3), బి చంద్రకళ (శహపురం), జీ వర్మ (పైన) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ముఖ్యంగా జూనియర్స్ ప్రమోషన్ పై జాయిన్ అయినటువంటి వారికి డిప్యూటీ ఎంపీడీవో రూములో గల లైబ్రరీ ద్వారా అనేక చట్టపరమైన విషయాలు తెలపడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మేడపల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలియని విషయాలు తెలుసుకుంటూ పని పట్ల నిబద్ధతతో ఉండి అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ ప్రశంసలు పొందే విధంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించాలని సూచించారు. గౌరవ అధ్యక్షులు మన్యం శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ కార్యవర్గానికి అన్ని విధాల సహకరిస్తూ ముందుకు నడిపించడం జరుగుతుందని తెలిపారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### • పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే







**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట మండలంలో విస్తృత పర్యటన చేశారు. ముందుగా మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో నెలకొల్పబడిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు. స్థానిక గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలన్నారు. అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్‌తో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు. శ్రీ శ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిత్శయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్ర రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది







- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- సొంత నిధులతో కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం ఎమ్మెల్యే
- వడ్డేకోతపల్లిలో సాగునీటి సమస్యకు పరిష్కారం
- గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు
- ఎమ్మెల్యే చొరవపై హర్షం
- ప్రజా సమస్యలపై యశస్విని రెడ్డి తక్షణ స్పందన
- నాయకత్వ లక్షణాలకు నిదర్శనం
- ప్రజాసేవే లక్ష్యంగా యశస్విని రెడ్డి నాయకత్వం
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**పెద్దవంగర,జూలై30:** పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం, వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తన సొంత నిధులతో కెనాల్ క్లీనింగ్ పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతిని సానుకూలంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి బుధవారం వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకున్నారు.కెనాల్ క్లీనింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా శ్రీకారం చుట్టారు.గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని, అయితే కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగునీరు సక్రమంగా పారలేని పరిస్థితులు నెలకొన్నాయి. మురుగు, మట్టి, చెత్త పేరుకుపోవడంతో కాలువ పూడికతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో, కాలువను శుభ్రం చేసే పనులను యశస్విని రెడ్డి స్వయంగా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...రైతుల సమస్యలే నా సమస్యలు. ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని అన్నారు.కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి నాయకత్వానికి అద్దంపడుతున్నాయని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు సేవ చేయడం తమ నైతిక బాధ్యత అని ఆమె పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, గ్రామ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్, మండల సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, శ్యామ్, సీతారామ్ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, బండారి వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. యాకయ్య.ఎస్.కె. సైదులు, మల్లేష్, శ్రీనివాస్, రమేష్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ డీఈ, ఏఈ, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

● జిల్లాలో రెండ్రోజుల పర్యటన



**కడప టౌన్ జులై 30:-** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కడపకు గురువారం రానున్నారు. జిల్లాలో గురు, శుక్రవారాల్లో రెండ్రోజుల పాటు ఆమె పర్యటించనున్నారు. ముందుగా, అనంతపురం నుంచి రోడ్డు మార్గాన గురువారం ఉదయం 11.30 గంటలకు పులివెందులలోని టీడీపీ కార్యాలయానికి ఇన్చార్జి మంత్రి సవిత చేరుకుంటారు. అక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు.. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జమ్మలమడుగుకు చేరుకుంటారు. ఆగస్టు 1న జమ్మలమడుగులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై అధికారులతో ఇన్చార్జి మంత్రి సవిత సమీక్షించనున్నారు. అనంతరం జమ్మలమడుగులోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి కడపలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకుని బస చేస్తారు. మరుసటి రోజు శనివారం జమ్మలమడుగులో జరగబోయే సీఎం చంద్రబాబునాయుడు కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొనబోతున్నట్లు మంత్రి కార్యాలయంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

# డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జులై 30:-** డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 31 వ వార్డులోని బొమ్మగుంట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపిస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మగుంటలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టి, త్రాగునీరు సరైన సమయంలో పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట 31వ వార్డు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డిసిపి ఖాన్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా జరిగిన దుకాణాల వేలం పాట




**తిరుపతి జులై 30:-** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలకు కమిషనర్ ఎన్.మౌర్య సమక్షంలో బుధవారం బహిరంగ వేలం పాట ప్రశాంతంగా నిర్వహించారు. కరంబాడి మార్గంలోని వినాయక సాగర్ వద్ద గల దుకాణ సముదాయం, వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్, లీలా మహల్ వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని గదులు, ఇందిరా మైదానం లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించారు. కాగా వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్ వేలం వాయిదా పడింది. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు, వైకుంఠపురం మార్కెట్ నందు గల దుకాణాలకు నిర్వహించిన వేలం లో ఎవ్వరూ పాల్గొనలేదు. ఈ బహిరంగ వేలం డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రీకరణ పథకం ద్వారా రైతులు పంటల సాగులో ఖర్చులను తగ్గించుకోవచ్చు

● మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేష్

● గొల్లలగూడూరు "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించిన ఏ.ఓ






**వేముల జూలై 30:-** యాంత్రికరణ పథకం ద్వారా పంటల సాగులో ఖర్చులు తగ్గించుకొని మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేష్ పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక గొల్లలగూడూరు గ్రామంలో బుధవారం ఉదయం రైతులతో కలిసి "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఏ.ఓ ఓబులేష్ నిర్వహించారు.అందులో భాగంగా మాట్లాడుతూ...పంట పొలాలలో తగు మందులు పిచికారి చేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరిస్తూ..కలుపు,తెగులు మరియు పురుగు పెరుగుదల ఉత్పరకాల్లో చేపట్టవలసిన చర్యలు గూర్చి తెలిపారు.అలాగే మినుములో వచ్చే పల్లాకు తెగులు,ఆకుమచ్చ తెగులు నివారణకు ఎక్సా కొనసాల్ లేదా ప్రొపికోనజల్లు 2 ఎం.ఎల్ లో ఒక ఆఫ్ లీటర్ వాటర్ కలిపి పిచికారి చేయాలనీ,వేరుశనగలో పైరులో కలుపు నివారణకు విత్తిన 16 రోజుల తర్వాత హిమాజి తీపిర్ 10 శాతం 250 ఎం.ఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలనీ ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టం

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప రూరల్ జూలై 30 :-** ఆగస్టు 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి.. జమ్మలమడుగు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా కడప విమానాశ్రయంతో పాటు జమ్మలమడుగు మండల పరిధిలోని అంబవరం గ్రామపంచాయతీ సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు గ్రామాన్ని చేరుకుని, అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభ నిర్వహించే ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలపై అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. అనంతరం సాయంత్రం.. ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించే నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో.. భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.అనంతరం ఎఎస్ఎల్ లో భాగంగా.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని చేరుకుని.. అక్కడి హెలిప్యాడ్ ను, ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి... ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, బద్వేలు, కడప ఆర్డిఓలు సాయిశ్రీ, చంద్రమోహన్, జాన్ ఇర్విన్, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, సీఎం సెక్యూరిటీ అధికారులు, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లపై అధికారులు స్పందించాలి

● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి



**చెన్నూరు, జులై 30-** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్కడ ఉన్నటువంటి పరిస్థితుల పై సంబంధిత అధికారులు హాస్టలను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలని వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కమలాపురం నియోజకవర్గం లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్లను సందర్శించడం జరిగిందని ఆయన అన్నారు. అందులో భాగంగా చెన్నూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంగళవారం రాత్రి పరిశీలించి అక్కడ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింద న్నారు. ఆయన హాస్టల్ విద్యార్థుల సమస్యల గురించి మాట్లాడుతూ, చెన్నూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఇప్పటివరకు విద్యార్థులకు మెను ప్రకారం భోజనంలో గుడ్డు అందించడం లేదని విద్యార్థులు చెప్పినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా అక్కడ టాయిలెట్ల సమస్య ఎక్కువగా ఉందని టాయిలెట్లు సక్రమంగా లేవని తెలిపారు. హాస్టల్ భవనానికి సంబంధించి కిటికీలు సక్రమంగా లేకపోవడం వల్ల హాస్టల్ చుట్టూ పొలాలు ఉన్న కారణంగా దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. కిటికీలు దెబ్బ తిన్న కారణంగా దోమలు ఎక్కువగా హాస్టల్లోకి రావడం జరుగుతుందని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అక్కడి విద్యార్థులు వాపోడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సమగ్రంగా ఆ సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో విద్యా వ్యవస్థను మరింత పట్టిష్టం చేయడం జరుగుతుందని చెబుతున్నదని అయితే అది సక్రమంగా కార్యరూపం దాల్చడం లేదని మాటలకే పరిమితం అయినదే తప్ప, విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని ఆయన ప్రభుత్వాన్ని తీరులను దుయ్యపట్టారు.ఇక్కడే కాదు ప్రతి చోట ప్రభుత్వ హాస్టల్లల్లో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్న వారు భయందోలనకు గురవుతున్నారని తర్వాత తమను ఏమైనా అంటారని వారు భయపడుతున్నారని ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. అధికారులు హాస్టలను తనిఖీ చేసి అక్కడ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరడం జరిగింది. హాస్టళ్లకు సంబంధించిన విషయాలను విద్యార్థి విభాగ నాయకులకు చెబితే వారిని అక్కడ సిబ్బంది ఏ విధంగానైనా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఈ విషయాలు విద్యార్థులు క్షుణ్ణంగా తమకు తెలియజేశారని ఆయన అన్నారు. అధికారులు సమస్యలపైనే కాకుండా, విద్యార్థులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నప్పుడు వారి సమస్యలు చెప్పడం జరుగుతుందని అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఉప్పరపల్లి ఎంపీటీసీ నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రారెడ్డి, మహేష్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు జులై 30:-** బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి ఆధ్వర్యంలో 15 అంశాల అజెండాతో కౌన్సిల్ సమావేశం మున్సిపల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో 14 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించగా, 1 అంశం రద్దు చేశారు. అనంతరం కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఫాగింగ్, డోర్ టూ డోర్ చెత్త సేకరణ పై దృష్టి సారించాలని, గత ప్రభుత్వంలో వున్న చెత్త సేకరణ వాహనాలు తొలగించడం వలన ప్రజలు రోడ్లపై, కాల్వలో చెత్తను పడేస్తున్నారని, తమ వార్డులో పెద్ద కాల్వ వుండటం, అక్కడ అప్పుడప్పుడు పందులు పడి తొలగించే వారు లేక దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ తిరుపతి నగరంలో చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో వున్నాయని, కేవలం ప్రొద్దుటూరు లోనే దుస్థితి వుందని వివరించారు. కాగా కమిషనర్ రవి చంద్రారెడ్డి స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వున్న శానిటైజేషన్ విధానమే ప్రొద్దుటూరు లోనే వుందని, ఇక్కడ కూడా చెత్త సేకరణ జరుగుతోందని వివరించారు. అక్కడక్కడా సిబ్బంది కొరతతో లోపాలున్నాయని తాను ఇటీవలే బదిలీపై వచ్చానని, సరి చేస్తానని స్పష్టం చేశారు. పలువురు కౌన్సిలర్లు కూడా మురుగునీటి కాల్వలు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలి పారిశుద్యం మెరుగుపరిచేందుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని, మురుగునీటి కాల్వలు శుభ్రం చేయడం, కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నివారణ మందు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను వర్షాకాలంలో రోగాలు బారిన పడకుండా కాపాడాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించారు. లెస్ కు వేసిన టెండర్లను రీకాల్ చేయడం సరికాదని కౌన్సిలర్లు తెలపగా ఒక టెండర్ మాత్రమే వస్తే నిబంధనల ప్రకారం తప్పదని అధికారులు తెలిపారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యుల సమన్వయం తోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని, మిషన్, మ్యాన్ పవర్ పెంచాలని కౌన్సిలర్ నూకా నాగేంద్ర తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ విజయకుమార్ సర్కిల్ లోని సిరిపురి కాంప్లెక్స్, కొర్రపాడు రోడ్డు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం వలన మున్సిపాలిటీ కి ఆదాయం వస్తోందని, ఇదే తరహాలో కొర్రపాడు రోడ్డు పెట్రోల్ బంక్ ప్రక్కన గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో కూడా కాంప్లెక్స్ నిర్మిస్తే మున్సిపాలిటీకి మరింత ఆదాయం వస్తుందని వివరించారు. అదేవిధంగా మున్సిపాలిటీ మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్, ఆర్ఓ స్థానాలు భర్తీ చేయాలని తెలిపారు. అదేవిధంగా మరో వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ వద్ద వచ్చే ఆదాయం పూర్తిగా మున్సిపాలిటీ కి జమ కావడం లేదన్నారు. కమిషనర్ స్పందిస్తూ సక్రమంగానే జమవుతోందని తెలిపారు. కాగా ఈ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో టిడిపి కౌన్సిలర్లు సభ నుంచి బయటికి వెళ్లగా చివరి వరకు కేవలం నలుగురైదుగురు టిడిపి కౌన్సిలర్లు మాత్రమే వున్నారు. వైసీపీ కౌన్సిలర్లు మాత్రమే హాజరైన వారంతా సభ పూర్తయ్యే వరకు నిబద్ధతతో వున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.







# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

- ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి
- విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి
- ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు గాలి చంద్ర , సిపిఐ జిల్లా కార్యదర్శి



**సింహాద్రిపురం జులై 30:-** విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు బుధవారం అంకాలమ్మ గూడూరు లోని స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన సిపిఐ సింహాద్రిపురం మండల సమితి సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, మండల నాయకులు అమీర్, అనిల్, వినయ్, సురేష్, అంకన్న, తదితరులు పాల్గొన్నారు

# రైల్వే మార్గం నిర్మించాలి



**ఉరవకొండ జులై 30:-** ఆంధ్ర కర్ణాటక సరిహద్దులోని పూర్తిగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయగల గుంతకల్ నుంచి ఉరవకొండ మీదుగా తుంకూరు రైల్వే నిర్మాణ మార్గం ఏర్పాటు చేయాలని గతంలో సిఫారసుంది అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లా నందు రైల్వే డివిజన్ కేంద్రమైన గుంతకల్ నుంచి ఉరవకొండ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు కలుపుతూ ఈ రైల్వే మార్గం ఉరవకొండ కళ్యాణ్ దుర్గం మడకశిర మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని మధుగిరి కొరటగిరి పావుగడ ప్రాంతాలను కలుపుతూ బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం నిర్మించుటకై గతంలోనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం 1933వ సంవత్సరం ప్రతిపాదన చేసినది రైల్వే మార్గం సంబంధించిన ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు రైల్వే మార్గం ఆంధ్ర కర్ణాటక రెండు రాష్ట్రాల్లోని కొన్ని వందల గ్రామాలు లబ్ధి పొందే అవకాశం తో పాటు వేలాదిమంది ప్రజలకు మరియు రైతులకు వ్యాపారస్తులకు అలాగే చదువుకునే విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి కొరకు పుట్టకూడదు వెళుతున్న గిరిజన కూలీలకు మరియు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సౌకర్యంతో పాటు ఈ రెండు రాష్ట్రాల ఆంధ్ర కర్ణాటక రైల్వే మార్గం ద్వారా అనంతపురం జిల్లాలో వందలాది గ్రామాలు లబ్ధి పొందే ప్రాజెక్టును వెంటనే చేపట్టి వేలాదిమంది ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం రైల్వే మార్గం నిర్మించి అభివృద్ధికి పాటుపడాలని అదేవిధంగా మార్గం గతంలో 2001 సంవత్సరంలో మరియు 2018 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు దృష్టికి అలాగే కేంద్ర రైల్వే మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగినది ఇప్పటికైనా మన అనంతపురం జిల్లా పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర కర్ణాటక రాష్ట్రం సరిహద్దులు అనుకూలంగా ఉన్నాయి రైల్వేమార్గమును చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, నూతనంగా ఎన్నికైన బిజెపి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు, అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా, అనంతపురం నగరంలో లలిత్ కళాపరిషత్ లో బిజెపి నాయకుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, ఈ రైల్వే మార్గం నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి, దృష్టి తీసుకెళ్లి మీకు రైలు మార్గం నిర్మించాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ నాయక్ వినతిపత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లాలెప్ప, బిజెపి సీనియర్ నాయకులు వీరాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు,దాసరి రామ్మూర్తి,, సుగాలి గోపాల్ నాయక్, ఆశావాది రవికుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# శాసనమండలి సభ్యులు రామగోపాల్ రెడ్డికి నిమ్మలకుంట తోలుబొమ్మను బహుకరించిన తోలుబొమ్మ కళాకారుడు



**పులివెందుల జులై 30:-** పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యులు గారి గృహం నందు నిమ్మలకుంట తోలుబొమ్మను శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి బహుకరించిన ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మ కళాకారుడు కుల్లాయప్ప.శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులాయప్ప, దలవాయి శివమ్మలకు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డులను పొందారు. ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు.ఈ తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అంతరించిపోకుండా ఇలాంటి కలలను కాపాడుకుంటూ శ్రీకృష్ణ చరిత విశ్వరూప హనుమాన్ వంటి కళాఖండాలను రూపొందించి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి వాలి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని శాసనమండలి సభ్యులు ఆకాంక్షించారు.దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చినందుకు వారిని ప్రశంసించారు. అనంతరం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దలవాయి శివమ్మకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ఎంపికకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

# జర్నలిస్టులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్**

**ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు**





**గొల్లపూడి జూలై 30:-** జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజా హితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచించారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ లో పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత ను కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. గౌరవాధ్యక్షుడు ఎం.నాగేశ్వర రావు, నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ లను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, కార్యవర్గ సభ్యులు ఎస్.నాగరాజు, సిహెచ్.మురళి, ఆర్.క్రాంతి కుమార్, యు.ఆదాం పాల్గొన్నారు.

# శిలువలను ధ్వంసం చేసినట్లు పై చర్యలు చేపట్టండి



**తాండూరు జులై 30:-** మల్లెల ఘాట్ రోడ్ వద్ద ఉన్న ఏసుక్రీస్తు శిలువలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది ఈ విషయంగా పులివెందుల డీఎస్పీ కి తాండూరు ఎస్సై కి కలిసి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ ఘటన వెలుగులోకి రావడంతో సంగతి తెలుసు కానీ దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ మరియు పులివెందుల పాస్టర్ అసోసియేషన్ వారు తెలుసుకొని ఆ ప్రదేశానికి వెళ్లి ధ్వంసం చేయబడిన ఆ సిలువలను చూసి డీఎస్పీ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ మరియు పులివెందుల పాస్టర్ అసోసియేషన్ వారు ప్రశాంత్, కిషోర్ నిర్వాహకుడు యేసు రత్నం

# బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుళ్లను సన్మానించిన ఎస్సై



**ప్యాపిలి, జులై 30:** ప్యాపిలి పోలీస్ స్టేషన్ నుండి బదిలీలపై వెళ్తున్న సిబ్బందిని ఎస్సై మధుసూదన్ మరియు స్టేష న్ సిబ్బంది సన్మానించారు. సుదీర్ఘకాలం ప్యాపిలి పోలీస్ స్టేషన్లో విశేషమైన సేవలందించిన కానిస్టేబులు లక్ష్మి నాగరాజు, బి.రా మాంజినేయులు, కె. నాగరాజు కానిస్టేబుళ్లను శాలువల తో సత్కరించరు. వెళ్లే పోలీస్ స్టేషన్లో కూడా మంచిగా పని చేసి, పోలీస్‌శాఖకు మంచిపేరుతీసుకురావాలని, వారికి సూచించారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**- డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి**



**ప్యాపిలి, జులై 30:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 32వ బూత్ లో బుధవారం కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ నంద్యాల జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా అనుదీప్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని, యువత రాజకీయాల్లో ఉత్సాహంగా ఉండాలని , పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జి ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఖాజా పీర్, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ యాదవ్,నడిగడ్డ నాగేంద్ర, గడ్డం అంకిరెడ్డి,వార్డు మెంబెర్ వెంకటేష్, ఎస్కే వలి, మాజీ ఎంపిటిసి చల్లా వీరా, ప్రిన్సిపాల్ మధు కొంగనపల్లి మధు తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆలేరు 6వ వార్డు మున్సిపాలిటీలో రేషన్ కార్డుల పంపిణీ

**యాదాద్రి జులై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేటలో బుధవారం రోజు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ వార్డ్ ఆఫీసర్ లావణ్య మరియు ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ఎంఎ ఏజాస్, వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కూళ్ల నర్సింహులు, 6వ వార్డ్ కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనే యులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, కూళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్దిరా జు, వట్టిపల్లి రాములు, కూళ్ల బిక్షపతి, బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మైనారిటీల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం

**- డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**



**ప్యాపిలి, జులై 30:** మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 32వ బూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనంతరం ప్యాపిలి మండల మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సయ్యద్ అక్బర్ ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎమ్మెల్యే కోట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు సయ్యద్ అక్బర్ తో పాటు ఉపాధ్యక్షులు ముస్తఫా కమిటీ సభ్యులు చాడంగుల మాలిక్ భాషా, అనీఫ్ బాషా, డి. రఫీ, ఖలీల్, బిరువాలా బాషా, ఎలక్ట్రీషియన్ జాఫర్ లు ఇస్లాం పద్ధతిలో ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డికి చద్దార్ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జి ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీతొప్పెల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఖాజాపీర్, రామ్మోహన్ యాదవ్,ఎస్కే వలి, చల్లా అనుదీప్, చల్లా వీరా,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**బీ.సీ.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు**

**ఆదోని జులై 30:-** ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మరియు బీ.సీ.నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపుగా 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు హామీ మేరకు బీ.సీ.లకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు హామీ ఇచ్చారు.కావున బీ.సీ.లకు వెంటనే రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీ.సీ.లకు పొ రుగు రాష్ట్రమైన తెలంగాణ యందు బీసీలకు 42% రిజర్వేషన్లు ఏర్పాటు చేయడమైనది. కావున ఆంధ్రప్రదేశ్ నందు అధిక శాతం ఉన్నటువంటి బీ.సీ.లకు, స్థానిక సంస్థలలో 50% రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలి, అలాగేబీ.సీ. హాస్టల్స్ కు నూతన భవనాలు ఏర్పాటు చేయాలి. మరియు ఉన్న వాటికి మౌలిక



సదుపాయాలు ఏర్పాటు చేయాలి. మరియు బీ.సీ. విద్యార్థులకు, ప్రతి విద్యార్థికి కూడా హాస్టల్ సీటు కల్పించే విధంగా ఏర్పాటు చేయాలి. అలాగే కేంద్రంలో ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ ఓ.బీ.సీ.లకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి. అని డిమాండ్ చేయడమైనది. ఈ సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షులు, ధనాపురం శేషన్న, రిటైర్డ్ ఎమ్మార్వో పి. షేక్ శావలి,డివిజన్ గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, తాలూకా గౌరవ సలహాదారులు, కపటి వీరభద్ర, బి రాముడు, జాయింట్ సెక్రెటరీ, బి వెంకటేష్, పట్టణ గౌరవ సలహాదారులు, రిటైర్డ్ టీచర్ రామలింగప్ప, నల్లారెడ్డి,బెస్త ప్రకాష్ , పట్టణ జాయింట్ సెక్రెటరీ, బి.చిన్న ఈరప్ప, దీపక్ కుమార్, పగడాల కిరణ్ కుమార్,కత్తి ప్రసాద్, ఈ.సీ. మెంబర్ తరుణ్ కుమార్,కౌతాళం మండల అధ్యక్షులు వీరేష్,పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధిని ప్రోత్సహించండి

**- హీరా నాయక్ సంయుక్త సంచాలకులు**






**పాణ్యం, జులై 30:** నంద్యాల జిల్లా మత్స్య శాఖ అధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల పాత్ర పై జిల్లా స్థాయి వర్క్షాప్ సందర్భంగా నిన్న పాణ్యం మండలములోని పాణ్యం మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటి సమావేశ భవనము నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి జి.హీరా నాయక్ సంయుక్త సంచాలకులు పాల్గొని వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలో స్థిరమైన మత్స్యకార అభివృద్ధిని ప్రోత్సహించడంలో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడంలో మత్స్యకారుల సహకార సంఘాల పాత్ర ఎంతో వున్నదని పేర్కొనారు. ఇందులో జిల్లా సహకార శాఖ సిబ్బంది వి.రాములు రషీద్ మరియు ఫక్రుద్దీన్ పాల్గొనారు, మత్స్య శాఖ సిబ్బంది ఎన్.చక్రవర్తి సూపరింటెండెంట్ సి.వెంకట రమణ సీనియర్ సహాయకులు శిరోమణి శివకుమార్ ఉదయ కుమార్ విలేజ్ ఫిషరీస్ అస్సిస్టంట్స్ విజయకుమార్ ఎం.పి.ఎఫ్.ఈ.ఏ. వారు కూడ పాల్గొనారు మరియు వై.వి. సుబ్బయ్య అద్యక్షులు, నంద్యాల జిల్లా బెస్త సంఘము వై. రామ చంద్రుడు ప్రెసిడెంట్ పాణ్యం మత్స్య సహకార సంఘము రంగా రమేశ్ ఎంపిటిసి పాణ్యం తదితరులు పాల్గొనారు.

# ప్రతి గ్రామంలో ఎస్‌హెచ్‌జిలు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళికలను తయారు చేయాలి

- **వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు**
- **వేములలో గ్రామ శ్రేయస్సు స్థితిస్థాపకత ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహణ**

**వేముల జులై 30:-** వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక బృందాలు)లు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళికలను తయారుచేయాలనీ మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.బుధవారం ఉదయం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మరియు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకి ఏపీఎం ఆంజనేయులు "గ్రామ శ్రేయస్సు స్థితిస్థాపకత ప్రణాళిక" శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఏపిఎం మాట్లాడుతూ...డ్వాక్రా



మహిళలు ప్రభుత్వ పథకాల హక్కు ప్రణాళిక,డ్వాక్రా మహిళలకు జీవనోపాదుల ప్రణాళిక,పబ్లిక్ గూడ్స్ అండ్ సర్వీసెస్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్ ప్రణాళిక,సామాజిక అభివృద్ధి ప్రణాళిక,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన మొదలైన అంశాలపైన అవగాహన కల్పిస్తూ..ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోనూ గ్రామ సమాఖ్యలలోను గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళికలను తయారుచేసి అక్టోబర్ 2 తేదీన ప్రతి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ అధ్యక్షతన జరిగే గ్రామసభ లో డ్వాక్రా మహిళలు పాల్గొని గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన గ్రామీణ జీవనోపాధుల మెరుగుదలకు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం మాస్టర్ ట్రైనర్ జ్యోతి మాట్లాడుతూ..గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభలో డ్వాక్రా మహిళలు పాల్గొని మహిళలు గుర్తించిన సమస్యలు మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చర్చ జరిపి ఆమోదించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జైపాల్,గంగరాజు,నాగేశ్వరి,కోన హరికృష్ణ,మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి,డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సేవలు.. మంచిని ప్రోత్సహించాలేకాని అడ్డుకోవడం సరికాదు

**మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి...**

**నంద్యాల, జులై 30:** శిల్పా సేవాసమితి ద్వార దశాబ్దానికి పైగా రాజకీయాలకు అతీతంగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, మంచిని ప్రోత్సహించాల్సిందిపోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని, దీనివల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆద్వర్యంలో 133 ముంది మహిళలకు 21 లక్ష6వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా, బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు పి పి మధుసూదన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్



రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దకాలంపైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభాపేక్షలేకుండా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పాసహకార్, రైతుసహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైఎస్సార్ కళ్యాణముండవం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవాకార్యక్రమాలను కొందరు




పనిగట్టుకొని అడ్డుకుంటున్నారని అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. తాము చేస్తున్న సేవాకార్యక్రమాలకు అడ్డుకునేవారు అంతకంటే ధీటుగా పోటీపడి ప్రజలకు వారు సేవలను అందించాలని హితవుపలికారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా నంద్యాల ప్రజలను శిల్పాకుటుంబంగా భావిస్తూ సేవాకార్యక్రమాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రజల మంచిని కోరేవారు ఎవరైనా శిల్పా సేవాకార్యక్రమాలను ఆడ్డుకోరన్నారు. శిల్పా సేవాసమితి ఒక వ్యాపార సంస్థకాదని రాజకీయాలకు తావులేకుండా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శిల్పా మహిళా సహకార్ ద్వార రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ధికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

# దుబ్బాకలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో

**రామన్నపేట జులై 30:**దుబ్బాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసువాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో, ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



# దేవాదాయ శాఖ, రోడ్లు భవనాల శాఖ మంత్రులను ఆశీర్వధించిన కొత్తూరు దేవస్థాన పూజారులు



**నంద్యాల,జులై 30:**రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ప్రముఖ క్షేత్రమైన కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానము అర్చక అధికారులు బుధవారం వేదమంత్రములతో ఆశీర్వచనము నిర్వహించారు. కొలిమిగుంట్ల మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు ఏడు కోట్లతో నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయము కుంబాభిషేకమునకు హాజరైన వారికి మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి స్వగృహం నందు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.మోహన్, అనంతపురం జిల్లా అధికారి సి.తిరుమలరెడ్డి, కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఈఓ. యంరామక్రిష్ణ, యాగంటి ఈఓ పాండురంగారెడ్డి, అర్చకులు సురేష్ శర్మ, కృష్ణయ్య స్వామి, అధికార సిబ్బంది నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, కంకణధారణ చేసి వేద మంత్రములతో ఆశీర్వచనములు చేశారు.

# నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించండి

- **కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి**



**నంద్యాల,జులై 30:**నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి నంద్యాల జిల్లా రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సంబంధిత ప్రధాన సమస్యలు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, రైల్వే ప్రయాణికుల సౌకర్యం, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని,కేంద్ర రైల్వే శాఖ మంత్రి మా అభ్యర్థనలను పరిగణించి, తగిన పరిష్కారాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారని,రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

## •ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు •వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు

**ఏలూరు,జూలై30:** ఉమ్మడి ఏపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ది లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది.



కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్దులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై30:** పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా పెరిగినట్టా... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.



# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహీంద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా



దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ – వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్

అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్ దూసుకెళుతోంది. గత రెండు దశాబ్దాలుగా ఈ రంగంలో భారత్ అద్భుత విజయాలతో ప్రపంచ దేశాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇస్రో శాస్త్రవేత్తలు తక్కువ ఖర్చుతో చంద్రయాన్ సిరీస్ ప్రయోగాలు విజయవంతం చేసి అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారతదేశం, అమెరికా సంయుక్తంగా నిసార్ అనే ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఉపగ్రహం భూమిపై సంభవించే ప్రకృతి వైపరీత్యాలను మరింత ఖచ్చితంగా అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలాగే భూమిపై నిఘా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రయోగాన్ని బుధవారం శ్రీహరికోట నుండి చేపట్టనున్నారు. ఈ మిషన్ ద్వారా రెండు దేశాల మధ్య అంతరిక్ష సహకారం మరింత పెరుగుతుంది. విపత్తు నిర్వహణ, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని భావిస్తున్నారు.ఇటీవల యాక్సియం-4 మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో- నాసా ఇప్పుడు మరో బృహత్తర ప్రయోగానికి సిద్ధమయ్యాయి. భూమిపైన సంభవించే ప్రకృతి వైఫరీత్యాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు, భూమిపై పక్కా నిఘాను ఉంచే నిసార్ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టేందుకు సిద్ధం అయ్యాయి. ఈ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచే ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో



భారత్- అమెరికా అంతరిక్ష సహకారం మరింత పెరగడమే కాకుండా విపత్తుల నిర్వహణ, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. నిసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ అని అర్థం. ప్రస్తుతం భూమిపై జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి నాసా -ఇస్రోలు ఈ నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధం అవుతున్నాయి.ఈ చారిత్రాత్మక మిషన్.. భూఉపరితలం, మంచు పర్వతాలపై జరుగుతున్న చిన్నచిన్న మార్పులను గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్తి వివరాలతో నమోదు చేయనుంది. వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాల పర్యవేక్షణ, సముద్రపు మంచు, హిమానీనదాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి హై రిజల్యూషన్ ఫోటోలను షేర్ చేస్తుంది. అంతరిక్ష పరిశోధనల్లో శక్తిమంతమైనవిగా పేరున్న రెండు దేశాలు కలిసి ప్రయోగం చేపడితే అదే నిసార్. భారత్, అమెరికా కలిసి చేపట్టిన నిసార్ ఉపగ్రహం ప్రయోగం గురించి ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అత్యాధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఈ శాటిలైట్ ప్రయోజనాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూవాతావరణంలో మార్పుల అధ్యయనం, సముద్రాల అధ్యయనంలో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కానుంది. అలాగని ఈ ప్రాజెక్టు లాంచ్ ప్యాడ్ పైకి ఎక్కడం అంత తేలికేం కాలేదు. దీని వెనుక నాసా, ఇస్రో శాస్త్రవేత్తల పదేళ్ల కృషి ఉంది. సుమారు రూ. 12,500 కోట్ల ఖర్చుతో ఈ మిషన్‌ను చేపట్టారు.ఈ ఉపగ్రహాన్ని జులై 30న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్-16 రాకెట్ ద్వారా సాయంత్రం 5. 40 గంటలకు ప్రయోగించేందుకు ముహూర్తం నిర్ణయించారు. ఈ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని భూమికి 743 కి.మీ ఎత్తులో, 98.40 డిగ్రీల కోణంలో భూకక్ష్యలో ప్రవేశపెడుతుంది.

# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ, బుమ్రా, జడేజా

### ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్‌లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్‌లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్‌లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్‌లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్‌లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్‌కు చెందిన జాకబ్ డఫ్ఫే టాప్‌లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.

# నేడు భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య కీలక టెస్టు




- భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా
- శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!
- కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరేవకాశం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు.

ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్. వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు.ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్ ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది.

# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

### ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది.ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు. ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్- జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్





# టీమిండియా స్టాఫ్‌తో పిచ్ క్యూరేటర్ వాదనకు దిగాడు

### అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు

### టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ

ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరేటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరేటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యలతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది. మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3-1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్థ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.



# కేకేఆర్ హెడ్ కోచ్ రాజీనామా



ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ తన పదవికి రాజీనామా చేశారు. బ్రెండన్ మెక్‌కల్లమ్ అనంతరం 2021లో కేకేఆర్ హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన చంద్రకాంత్ పండిట్.. ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ అందించాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా టీమ్ మెంటార్ గౌతం గంభీర్‌కు వెళ్లింది. అతను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో చంద్రకాంత్ పండిట్ జట్టును నడిపించాడు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో కేకేఆర్ దారుణంగా విఫలమైంది.విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను వదిలేసుకోవడం ఆ జట్టు కొంపముంచింది. అజింక్యా రహానే సారథ్యంలో బరిలోకి దిగిన కేకేఆర్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన కేకేఆర్ మరో ఏడింటిలో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి.రూ. 23.75 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్ దారుణంగా విఫలమయ్యాడు. అయితే వెంకటేశ్ అయ్యర్‌కు ఇంత ధర చెల్లించడం వెనుక చంద్రకాంత్ పండిట్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ హెడ్ కోచ్‌గా వెంకటేశ్ అయ్యర్ ఆటను పండిట్ పర్యవేక్షించారు.ఈ కారణంతోనే అతను వెంకటేశ్ అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేశాడు. వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ ఆ జోరును ఐపీఎల్ 2025 సీజన్‌లో కొనసాగించలేకపోయాడు.చంద్రకాంత్ పండిట్ పర్యవేక్షణలో 42 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ 22 విజయాలు సాధించి 18 ఓడింది. మరో 2 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. చంద్రకాంత్ రాజీనామా నిర్ణయాన్ని కేకేఆర్ ధృవీకరించింది. ఎక్స్‌వేదికగా అతనికి వీడ్కోలు పలుకుతూ ఓ పోస్ట్ షేర్ చేసింది.'చంద్రకాంత్ పండిట్ జట్టును వీడేందుకు సిద్ధమయ్యారు. ఆయన పర్యవేక్షణలోనే కేకేఆర్ ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయాన్ని అందుకునేందుకు ఆయన చేసిన కృషికి మేం కృతజ్ఞులం. ఆయన నాయకత్వం, క్రమశిక్షణ జట్టుపై చెరగని ముద్ర వేశాయి. ఆయన భవిష్యత్తు మరింత బాగుండాలని కోరుకుంటున్నాం.'అని కేకేఆర్ ట్వీట్ చేసింది.చంద్రకాంత్ పండిట్ స్థానాన్ని భర్తీ చేసే కొత్త హెడ్ కోచ్ ఎవరా అనేది కేకేఆర్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇంగ్లండ్, కేకేఆర్ మాజీ కెప్టెన్ అయిన ఇయాన్ మోర్గాన్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ కూడా కేకేఆర్ జట్టును వీడుతాడనే ప్రచారం జరుగుతుంది. అతని స్థానాన్ని ప్రస్తుత మెంటార్ డ్వేన్ బ్రావోతో భర్తీ చేయాలని కేకేఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.




# పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరణ

ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) టోర్నమెంట్‌లో భారత్- పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్‌ను టీమిండియా బహిష్కరించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో భారత లెజెండ్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ జట్టు ఇది వరకే గ్రూప్ దశలో నూ పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో ఆ మ్యాచ్‌ను నిర్వాహకులు రద్దు చేశారు.



గురువారం, 31 జూలై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# అందమైన చీర కట్టులో 50 ఏళ్ల సోనాలి




ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు.. పోతుంటారు. కానీ కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండి పోతారు. కొందరు హీరోయిన్స్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు మూడు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. వారిలో సోనాలి బింద్రే ఒకరు అనడంలో సందేహం లేదు. ఈమె మధ్యలో సినిమాలను మానేసినా కూడా జనాలు ఈమెను మర్చి పోలేదు. ఈమె గురించిన వార్తలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సోనాలి క్యాన్సర్‌తో పోరాటం చేసి గెలిచి నిలిచింది. దాంతో ఆమెను ఎంతో మంది ఆదర్శంగా తీసుకుని ఆరాధిస్తూ ఉంటారు, వయసు మీద పడ్డా కూడా క్యాన్సర్‌తో పోరాటం చేసి, తిరిగి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అరుదైన స్టార్ అంటూ ఈమె గురించి ఆమె సన్నిహితులు, అభిమానులు చెబుతూ ఉంటారు. సోనాలి బింద్రే అందమైన ఫోటో షూట్ అందమైన సోనాలి బింద్రే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. సాధారణంగా హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. యంగ్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే, నడుము అందం చూపిస్తే ఖచ్చితంగా వైరల్ అవుతాయి. యంగ్ హీరోయిన్స్ చీర కట్టి నడుము అందం చూపించి, నాభి అందాలను చూపిస్తే నెటిజన్స్ ఆ ఫోటోలను తెగ వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. సీనియర్ హీరోయిన్స్ అలా స్కిన్ షో చేస్తే ఎబెట్టుగా ఉంటుంది. అలా చూపించినా కూడా చూసేందుకు ఆసక్తి చూపించరు. వారి వయసు తగ్గట్లుగా, వారి అందాన్ని చూపించినప్పుడు మాత్రమే ఆ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. 50 ఏళ్ల వయసులోనూ అదే అందం సోనాలి బింద్రే ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నట్టు అనిపిస్తూ ఉంటారు. 50 ఏళ్ల సోనాలి బింద్రే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తారు, ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. శృతి మించకుండా అందమైన ఫోటోలను, అందంగా కనిపిస్తూ సోనాలి షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి సోనాలి బింద్రే తన చీర కట్టు ఫోటోలతో సర్ ప్రైజ్ చేసింది. పింక్ చీర కట్టులో సోనాలి అందమైన ఫోటోలను షేర్ చేశారు. 50 ఏళ్ల వయసులోనూ సోనాలి చాలా అందంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్‌గా నటించేంత అందం సోనాలి సొంతం అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు

# రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం.. స్పెషల్ పోస్టర్ విడుదల

కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కాగా, రిషబ్ శెట్టి 'కాంతార' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.





# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల



విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ



సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# గట్టి ప్లానింగ్ తో బెల్లంకొండ..?

బెల్లంకొండ శ్రీనివాస్ రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. యువ హీరోల్లో మాస్ ఇమేజ్ తెచ్చుకున్న బెల్లంకొండ శ్రీనివాస్ చేస్తున్న సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా తన వరకు ది బెస్ట్ ఇస్తున్నాడు. భైరవం తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ రెండు క్రేజీ సినిమాలతో వస్తున్నాడు. ఆ రెండు సినిమాలు కూడా రెండు డిఫరెంట్ స్టోరీస్ తో వస్తున్నాయి. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు.. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు సినిమా వస్తుంది. సాగర్ చంద్ర టాలెంటెడ్ డైరెక్టర్.. అతనితో బెల్లంకొండ చేస్తున్న సినిమా కూడా అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని టాక్. సినిమాలో హీరో ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో నటిస్తున్నాడు. ఈ సినిమా డిఫరెంట్ ట్రీట్మెంట్ తో వస్తుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు కిష్కింధపురి చేస్తున్నాడు.ఈ సినిమాను కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో హర్రర్ నేపథ్యంతో ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాపై కూడా బెల్లంకొండ బాబు సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. ఈ రెండు సినిమాల విషయంలో మేకర్స్ పర్ఫెక్ట్ ప్లాన్ తో వస్తున్నారని తెలుస్తుంది. కిష్కింధపురి సినిమాలో అనుపమ హీరోయిన్ గా నటిస్తుంది. టైసన్ నాయుడులో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ హీరోయిన్ గా చేస్తుంది. ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ .. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ఆడియన్స్ ని అలరించాలని చూస్తున్నాడు. ఐతే ఫలితాలు కొన్నిసార్లు పాజిటివ్ గా ఉన్నా లేకపోయినా తన టార్గెట్ రీచ్ అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదన్నట్టుగా ప్రయత్నిస్తున్నాడు శ్రీనివాస్. భైరవం తో మంచు మనోజ్, నారా రోహిత్ తో కలిసి పనిచేశాడు బెల్లంకొండ హీరో. ఫ్యూచర్ లో కూడా మల్టీస్టారర్ సినిమాలకు ఎప్పుడు రెడీ అన్నట్టు చెబుతున్నాడు. బెల్లంకొండ హీరో నుంచి రాబోతున్న ఈ రెండు సినిమాలు ఆడియన్స్ కి మంచి ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది. టైసన్ నాయుడు, కిష్కింధపురి ఈ రెండు కూడా రెండు డిఫరెంట్ కథలతో ఆడియన్స్ ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. ఒక మాస్ హిట్ కొట్టి తన స్టామినా ఇది అని ప్రూవ్ చేసుకోవాలని బెల్లంకొండ హీరో ట్రై చేస్తున్నాడు. రాబోతున్న ఈ రెండు సినిమాలు బెల్లంకొండ హీరో కలని నిజం చేసేలా ఉన్నాయి. అదే జరిగితే బెల్లంకొండ మాస్ ఆడియన్స్ సూపర్ హ్యాపీ అని చెప్పొచ్చు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656